తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
10 ఆగస్టు 2025
పేజీలు : 10





# వైద్య విధాన పరిషత్‌లో ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

**టీవివిపిని త్వరలో సెకండరీ హెల్త్ డైరెక్టరేట్‌గా అప్ గ్రేడ్**

**అసోసియేట్ ప్రొఫెసర్స్‌లను ప్రొఫెసర్స్‌గా పదోన్నతులు**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 9 (జనం సాక్షి)**

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సిఏఎస్) 1690 డాక్టర్ పోస్టుల భర్తీ చేసేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ల సంఘం ప్రతినిధులు మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాన్ టీచింగ్ విభాగంలో డిఎంజి, డీఎంఈ, డిహెచ్, టీవీవిపిలలో టైం బాండ్ ప్రమోషన్ భర్తీలో వయోపరిమితి పెంపు పై కామన్ నిబంధనలు రూపొందించటానికి ఎక్సపర్ట్ కమిటీ తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో వెల్లడించినట్లు తెలిపారు. టీజీజీడిఏ డాక్టర్ల సంఘం ప్రతినిధులతో సంగారెడ్డిలోని తన నివాసంలో మంత్రి దామోదర్ రాజ నర్సింహా సమావేశమయ్యారు. ఈ సమావేశం లో తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవివీపీ)ను డెరెక్టర్ సెకండరీ హెల్త్‌గా త్వరలో అప్ గ్రేడ్ చేస్తామన్నారు. వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టర్ సెకండరీ హెల్త్‌గా అప్ గ్రేడ్ చేయడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు దోహద పడుతుందన్నారు. ఇటీవల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో సేవలు అందిస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్స్‌లను ప్రొఫెసర్స్‌గా పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలంగాణ గవర్నమెంట్ *మిగతా 7లో..*

**గ్రామ పంచాయతీ భవనం నుంచి సెక్రటేరియట్ వరకు**


# అన్ని భవనాలపై 'సోలార్'

**ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపండి**

**సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**





**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 9 ( జనం సాక్షి):**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షి యల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజు లలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయం తో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్‌పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని శాఖల అధికారులు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్‌కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికా రులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ



ఆదేశా నుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావానికి ప్రతీక రాఖీ పండగ


**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టేక్మాల్,ఆగస్ట్ 9 (జనం సాక్షి) :**

టేక్మాల్ మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రాఖీ పండుగలో పాల్గొన్న కలెక్టర్ సోదర భావానికి ప్రతీక గా రాఖీ పండగ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం టేక్మాల్ మండలం క్షేత్రస్థాయి పర్యటనలో



భాగంగా జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాన్ని సందర్శించారు. అక్కడ బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు దీవెనలు అందించారు. మన దేశ సంస్కృతికి సాంప్ర దాయాలకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తు ందని అన్నారు. ఇది సాధారణంగా సోదరీ మణులు తమ సోదరులైన అధికారులకు రాఖీ కట్టి, వారి రక్షణ కోసం ప్రార్థించే ఒక కార్యక్రమం అని వివరించారు. ఇది సమా జంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిం చడానికి దోహదపడుతుందని అన్నారు.




# పేట జిల్లాలో భారీ వర్షం

**పొంగిన వాగులు... నీట మునిగిన పంటలు**

**పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా లో శనివారం అర్థరాత్రి నుంచి తెల్ల జాము వరకు వర్షం ఉరుములు మెరుపులు ఎదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దాంతో మాగనూర్, మక్తల్, ఊట్కూర్ ,నారాయణపేట మండలాల్లో భారీ వర్షం కురిత డంతో వాగులు పొంగి పొర్లాయి.మాగనూర్ హైవేపై రాకపోకలకు అంత రాయం కలిగింది. అలాగే పత్తి,వరి పంటలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ఈ వర్షాకాలంలో ఇదే భారీ వర్షం అని రైతులు తెలిపారు. కాగా తెల్లవారు జాము వరకు వర్షం దంచి కొట్టడంతో జిల్లాలో అత్యధికంగా మక్తల్ మండలంలో 157.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా కొస్గి మండలంలో 1.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా ఊట్కూర్ మండలంలో 91.8.మి.మీ., నారాయణపేట మండలంలో 67 మి.మి., దామరగిద్ద మండలంలో 62 మి.మి.,మాగనూర్ మండలంలో 57 మి.మి.,మద్దూర్ మండలంలో 26.8 మి.మి.,కృష్ణ మండలం లో 17.5 మి.మి.,కొత్తపల్లి మండలంలో 17.3 మి.మి.దనవాడ మండలంలో 6.3 మి.మి.,గుండుమాల్ మండలంలో 4.3 మి.మి. వర్షపాతం నమోదైంది.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కు అందజేత

**ఖిల్లా ఘనపురం, ఆగస్టు,09 ( జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంనికి చెందిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుని రమేశ్వరమ్మకు మొదటి విడత లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి తన చేతుల మీదుగా శనివారం అందించారు. అనంతరం లబ్ధిదారులు రమేశ్వరమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి రుణపడి ఉంటామని ఈ రోజు లక్ష రూపాయల చెక్కును అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆగారం ప్రకాష్ , రవి నాయక్, ఆంజనేయులు, రాములు నాయక్,లచ్చి రెడ్డి బాబు,ముజహీద్, విజయ లక్ష్మి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు



**మద్దూరు ఆగస్టు 9 (జనంసాక్షి)**
మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో పద్మశాలీల ఆరాధ్య దైవమైన శ్రీ మార్కండేయ స్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి రోజు నిర్వహించే శ్రీ మార్కండేయ స్వామి ఉత్సవాలు, స్వామివారికి అభిషేకం, గాయత్రీ ధారణ, మరియు పురవీధుల గుండా స్వామివారి పల్లకి సేవ పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్య నిర్వాహణాధికారి, సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు.

## బిజెపి పూర్తిస్థాయి మండల కమిటీ ఎన్నిక

**మిడ్జిల్ ఆగస్టు 9 (జనం సాక్షి)**
బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం పూర్తిస్థాయి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా వాసుదేవ్, శేఖర్, నరేష్ కార్యదర్శులుగా భీమయ్య, రామకృష్ణ, దేవేందర్, విష్ణు నాయక్ కోశాధికారిగా భీమయ్య కార్యవర్గ సభ్యులుగా లాలు, శేఖర్, రామకృష్ణ, గణేష్, చందు నాయక్ , నాగేష్ లు ఎన్నుకోబడ్డారు. నూతనంగా నియమితులైన సభ్యులకు బిజెపి మండల శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కొరకు రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు నరేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బీజేవైఎం మండల అధ్యక్షుడు అంజి నాయకులు వెంకటయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




# జడ్చర్లలో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం

**మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**



**జడ్చర్ల, ఆగస్టు 9 (జనంసాక్షి):**
జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి కృషితో నియోజకవర్గంలో విద్యావ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. నియోజక వర్గానికి రూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, మహబూబ్ నగర్, జడ్చర్ల మధ్య ట్రిబుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషి ఫలితం అన్నారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ సహకారంతో జవహర్ నవోదయ విద్యాలయం నియోజకవర్గ కేంద్రంలోని బాలానగర్ మండలం పెద్దాయిపల్లి దగ్గర ఏర్పాటుకు మంజూరు కావడం నియోజకవర్గ విద్యాభివృద్ధిలో భాగమన్నారు. నవోదయ విద్యాలయ మంజూరుకు సహకరించిన ఎంపీ డీకే అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పెద్దాయిపల్లి సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు మంజూరు కావడాన్ని స్వాగతిస్తూ అంబేద్కర్, పూలే చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అశోక్ యాదవ్, బుక్క వెంకటేశం, నిత్యానందం, గౌస్ రబ్బాని, మాలిక్ షాకీర్, ఆనంద్, నర్సింలు, రమేష్ యాదవ్, అనుప కృష్ణయ్య, కౌన్సిలర్లు రమేష్, చైతన్య చౌహన్, రాజు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ జల్ది బిందె



**మాగనూర్ (జనం సాక్షి):**
మా గనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ శ్రావణమాసం ఉత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. ప్రతి శ్రావణ మాసం మూడవ శనివారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి స్వామికి జల్ది బిందె కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పల్లకిలో స్వామి వారి ఉత్సవమూర్తిని కాలినడకన తీసుకెళ్లి ముడు మాల్ దగ్గర కృష్ణా నదిలో వేద బ్రాహ్మ ణులు వాదిరాజ్ బన్నయ్య. కిష్టయ్య చారిలు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం జల్ది బిందెను దేవాల యానికి తీసుకొచ్చి ఉత్సవాలు నిర్వహించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం అభిషేకం నైవేద్యం అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్ కార్యదర్శి భరత్ కుమార్ కోశాధికారి కే కృష్ణయ్య గ్రామ పెద్దలు దండు సత్య నారాయణ ఆలంకుంట ఆంజనేయులు వాకిటి శ్రీనివాస్ చెన్నప్ప మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్ రాజు వాకిటి ఓబయ్య దేవేంద్రప్ప గడ్డం నరేష్ వాకిటి వెంకటయ్య పూజారులు ప్రభు కృష్ణయ్య రాకేష్ ప్రహ్లాదు భక్తులు అశేషంగా పాల్గొన్నారు.



## ఇంటింటికి బిజెపి

**- బిజెపి మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య**

**తూప్రాన్ ఆగస్టు 9 (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల ప్రమాణం చేస్తున్నావా అన్ని పథకాలను ఇంటింటికి అది ఓటుకు తెలియజేయున ఉద్దేశంతో ఇంటింటికి బిజెపి గడపగడపకు బూత్ అధ్యక్షుడు కార్యక్రమానికి నిర్వహిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షుడు పిట్ల పోచయ్య తెలిపారు. బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన "ఇంటింటికి బిజెపి – ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు"అనే కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షులు పిట్ల పోచయ్యఆధ్వర్యంలో గుండ్రేడీ పల్లి గ్రామం ఇంటింటికి బిజెపి గడపగడపకు బూత్ అధ్యక్షుడు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తూప్రాన్ మండల బీజేపీ జనరల్ సెక్రటరీ అంబటి మహేష్ యాదవ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ కుంట రాజ, ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, గుండ్రేడీ పల్లి బూత్ అధ్యక్షులు మహేష్ పటేల్,పెంట రెడ్డి, రాజ్ కుమార్, వంశీ, సందీప్, సదా నందం తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లిలో ఘనంగా యజ్ఞోపవీత గాయత్రి ధారణ

**కౌడిపల్లి ఆగస్టు 09 (జనంసాక్షి)**



మండల కేంద్రమైన కౌడిపల్లిలో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజరాల పున్నమ్మ సందర్భంగా శనివారం యజ్ఞోపవీతం (జంధ్యాధారణ) మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిష్కె నర్సింలు, ఆధ్వర్యంలో పద్మశాలీలు కౌడిపల్లిలోని పద్మశాలి సంఘం భక్త మార్కండేయ మహర్షి, మహేశ్వరాలయం ఆలయ నిర్మాణ స్థలం వద్ద మార్కండేయ మహర్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో సామూహిక యజ్ఞోపవీతం (జంధ్యాలు) ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, మంత్రి కృష్ణ, మంత్రి ఆంజనేయులు, సగ్గం భీమేష్, పద్మ సత్యనారాయణ, పోల శేఖర్, పోల నవీన్, కోమటిసాలే శ్రీనివాస్, పిష్కె శ్రీనివాస్, ఆరగొండ నర్సింలు, శ్రీను, రవి, కృష్ణ, పొన్న వెంకటేశం, వీరేశం, నరేందర్, తిరుపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ మిల్లెట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం

## ఫిషరీ సొసైటీ కార్యదర్శి వెంకటస్వామి



**బిజినేపల్లి ఆగస్టు 9 జనం సాక్షి**
మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి సేంద్రియ మిల్లెట్స్ ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర ఫిషరీ సొసైటీ కార్యదర్శి వెంకటస్వామి అన్నారు శనివారం మండల కేంద్రంలో బిజినేపల్లి మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు తుమ్మల అలోజి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మిల్లెట్స్ ఆర్గానిక్స్ అండ్ ఆయుర్వేద ప్రొడక్ట్స్ షాపును రాష్ట్ర ఫిషరీ సొసైటీ కార్యదర్శి వెంకట్ స్వామి చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేంద్రీయ మిల్లెట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఇవి పోషకాలు అధికంగా కలిగి ఉంటాయని ఆయన తెలిపారు. సిరి ధాన్యాలు తీసుకోవడం వల్ల మానవ ఆరోగ్యాని కాపాడుకోవడానికి ఎంతో సహాయపడుతుం దన్నారు. ఇప్పుడున్న సమాజంలో మనం తినే తిండి మొత్తం కల్తీతో కూడుకున్నదని ఇట్టి పరిస్థితులలో కల్తీతో తయారైన వస్తువులను మనం తినడం వలన మన ఆరోగ్యాన్ని మనమే పాడు చేసుకుంటున్నామని తెలిపారు. మనకు ఇప్పుడున్న ఆహార జీవనశలిని మరచి అరికలు, ఊదలు, సామలు, అండ్ కొరలు, కొర్రలు వీటితో ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు ఎక్కువగా ఉంటాయని వీటిని తప్పకుండా ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. బిజినేపల్లి ప్రాంతంలో ఆర్గానిక్ మిల్లెట్స్ ఆయుర్వేద దుకాణం ఉండడం ఎంతో సంతోషదాయకమని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు తేప్ప తిరుపతయ్య , జిల్లా ముదిరాజ్ మహాసభ సభ్యులు లక్ష్మయ్య ఎల్ఐసి , గొడుగు సహదేవుడు, సలేశ్వరం భయ్యా రాములు, భాషను సైదులు, బాలస్వామి, కురువ వెంకన్న, మాజీ సర్పంచ్ రాజేందర్ గౌడ్, బిసి సంఘం నాయకులు జాజాల ఆంజనేయులు, శివ, పరమేశు, బొడ్డు ఈశ్వర్, కావలి అంజి, సుదర్శన్, శ్రీశైలం, చిరంజీవి దశరథం, కంపెనీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభంగా జగలింగేశ్వర స్వామి పల్లకి ఊరేగింపు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా గుట్టపై గల హంద్రిక జగలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం కుర్వ గేరిలో పూజారి భీమన్న స్వగృహం నుండి పురవీదుల మీదుగా మహిళల బొడ్డెమ్మఆటలు కోలాట విన్యాసాలు మంగళ హరతులతో పల్లకి ఊరేగింపుతోపాటు గొలుసు తెంపే కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు.అంతకుముందు ఉత్సవ మూర్తి విగ్రహని మహా అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్వీనర్ జి,సుధాకర్ పూజారి మల్లప్ప కుర్వ సంఘం నాయకులు బొడ్డే మొళ్ల తిమ్మన్నా కర్రెపొళ్ల వెంకటప్ప గంటి హన్మంతు రాజు నారి ఎల్లప్ప నర్సప్ప మాణిక్యప్ప మైలారం అశోక్ మాలే వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

**నేడు అన్నదానం :** హంద్రిక జగలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటు ందని భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం ద్వారా నిరుపేద విద్యార్థికి లాప్టాప్ అందజేత



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 9 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన ఎం. ఎలీషా కుమారుడు ఎం.కిరణ్ కుమార్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కిరణ్ కుమార్ గౌడ్ గద్వాల పట్టణంలోని శృతి వనంలో శనివారము సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు లాప్టాప్‌ను అందజేశారు. మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ ఉండవల్లిలో చదివి ఇంటర్ గురుకుల కాలేజ్ మదనాపురంలో చదివి ప్రస్తుతం బీటెక్ సిఇసి కోర్స్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ హైదరాబాద్ నందు ఫ్రీ సీట్ తెచ్చుకొని చదువుతున్నాడనీ ,పేదరికంలో ఉన్నాకూడా ఎంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాల చదువుకొని ప్రస్తుతం అతను బీటెక్ ఫైనల్ ఇయర్ కాబట్టి తన చదువులకు అవసరమయ్యే ఒక లాప్టాప్‌ను వారి తల్లిదండ్రులకు సమకూర్చే ఆర్థిక స్థోమత లేక మన టీమ్ ను రిక్వెస్ట్ చేయడంతో మా సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ నుండి ఆ అబ్బాయికి ల్యాప్టాప్ ను గద్వాల పట్టణంలోని స్మృతి వనం గార్డెన్‌లో అందజేయడం జరిగిందనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా టీం సభ్యులకు విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ టీం సభ్యులకు మేమెంతో రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈకార్యక్రమంలో వెంకట్రాముడు, నగేష్, సంజీవ్, బెంజవెన్, రామన్న,నరసింహ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**జడ్చర్ల, ఆగస్టు 9 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో రూ. 6 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విడతలవారీగా సుబ్బారెడ్డి పరిధిలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, రాజు, చైతన్య చౌహన్, నాయకులు బుక్క వెంకటేశం, నిత్యానందం, అశోక్ యాదవ్, కోనేటి నరసింహులు, వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, బాలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతక ముందు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు చైర్ పర్సన్ పుష్పలత రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.



## శిథిలావస్థ మట్టి మిద్దెల్లో ప్రజలు ఉండకండి

**- మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు**



**మానవపాడు, ఆగస్టు 9 (జనం సాక్షి)**
ఎడతెరిపి లేని కురుస్తున్న వర్షంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల భారీ వర్షం కురుస్తుంది.. ఈ క్రమంలో అలంపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు మాట్లాడుతూ.. నిరంతరయంగా కురుస్తున్న వర్షంతో మున్సిపల్ పరిధిలో శిథిలా వ్యవస్థకు చేరిన మట్టి మిద్దేలు మొత్తం 14 గుర్తించినట్లు తెలిపారు. తాత్కాలికంగా వారికి పాత మున్సిపల్ కార్యాలయంలో షెల్టర్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పాండురంగ ఆలయంలో భక్తి శ్రద్దలతో సప్తహ





**రాయికోడు,ఆగస్టు 8,(జనం సాక్షి)**
మండల పరిధిలోని జంబిగి కె.గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర ఆలయంలో నాలుగవ రోజైన శనివారం సప్తహ భజన కార్యక్రమం కొనసాగించారు.బృందం సభ్యులు వామన్ రావు పాటిల్ ఆధ్వర్యంలో పండరీపూర్ బిందాస్ మహారాజ్ ఆశ్రమ భావి పీఠాధిపతి రాజేందర్ మహారాజ్ భక్తులకు ప్రవచనాలు బోధించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి అంతా ప్రముఖ కళాకారులు నర్సింగరావు పాటిల్ ఆధ్వర్యంలో జంబిగి పాంపాడు షాపూర్ తదితర గ్రామాల భక్తులు దేవాలయంలో భజన కీర్తనలు నిర్వహించి జాగరణ చేశారు. భక్తులందరికీ నిర్వాహకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా దేవాలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమం ప్రతిరోజు నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పలు ప్రవచనాలు భక్తులకు బోధిస్తున్నారు ప్రతిరోజు వివిధ గ్రామాల భక్తులచే భజన కీర్తనలు నిర్వహిస్తున్నారు.వివిధ గ్రామాల్లోని భజన మండలి కళాకారులు భజన మండలి భక్తులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## పొంగి పొర్లిన వాగులు వంకలు ప్రయాణికుల రాకపోకలు బంద్

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై చంద్రకాంత్**



**మానవపాడు, ఆగస్టు 9 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలంలో రాత్రి భారీ వర్షం కురిసింది.. మండల కేంద్రంతో పాటు చుట్టూ వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహి స్తునడంతో ప్రయాణికులు, రైతులకు, ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. నారాయణపురం, మానవపాడు అండర్ రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు భారీగా 6 ఫీట్ల వరకు నీరు నిలవడంతో రాకపోకలు స్తంభించాయి. మానవపాడు, అమరవాయి గ్రామాల మధ్య పెద్దవాగు ఉప్పొంగడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.మరియు గోకులపాడు,మానవపాడు మధ్య ఉన్న నక్కల వాగు బ్రిడ్జి పైన నీరు వర్షం నిలవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించామని ఎవరు కూడా ఇటువైపు రావడం, అటువైపు వెళ్లడం చేయవద్దని మానవపాడు ఎస్సై చంద్రకాంత్ శనివారం సూచించారు. బందోబస్తు ఉన్న వాగుల దగ్గర పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గిరి, భరత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**ఊర్కొండ ఆగస్టు 9, (జనం సాక్షి )**
మండల కేంద్రంలోని జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 108 అంబులెన్స్‌ను నాగర్ కర్నూలు జిల్లా మేనేజర్ బి.శ్రీను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు వాటి పనితీరు మందులు రికార్డులను పరిశీలించారు. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్‌లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది మారుతీ, లక్ష్మణ పాల్గొన్నారు.







# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు











**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
జిల్లా వ్యాప్తంగా శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెల మధ్య అనురాగలకు, అక్కతమ్ముల ఆప్యాయతలకు ప్రతీకైన రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమను చాటి చెప్పేందుకు దూర ప్రాంతాల నుంచి తల్లిగారింటీకి తోబుట్టువులు చేరుకుని సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఇటు రాఖీ పండుగ సందర్భంగా తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు పెద్ద ఎత్తున అక్క చెల్లెళు రావడంతో ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేటు వాహనాల్లో రద్దీ కానవచ్చింది. శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పండుగతో స్వీట్స్ దుకాణాలు, పూలు, పండ్ల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

**అన్నా చెల్లెళ్ల బంధాన్ని తెలిపేదే రాఖీ పండుగ**

**చిన్నంబావి ఆగస్టు 9 (జనం సాక్షి)**
అన్న చెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగను జరుపుకుంటారు. రాఖీ పండగ వచ్చిందంటే అన్నయ్యలు ఎంత దూరం ఉన్నా రాఖీ కట్టి అభిమానాన్ని చాటుకుంటారు. చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో అన్నయ్య భార్గవ రామ్‌కు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన చెల్లెలు ఆకాంక్ష. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ చిహ్నానికి వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు.

**రాజాపూర్, ఆగస్టు 9(జనంసాక్షి) :**
పల్లె నుండి పట్నానికి, పట్నం నుండి పల్లెలకు రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా అన్నా చెళ్ళెల్లు, అక్కా తమ్ముళ్ళు కలుసుకోవాలని ఉదయాన్నే అక్కలు, చెళ్ళెల్లు రావడంతో, ప్రతి గృహము ఆడపడుచులతో సందడి సందడిగా కనిపించింది. అన్నాతమ్ముళ్ళకు అక్కాచెల్లెళ్ళు రాఖీలు కట్టడం, తిరిగి అక్కాచెల్లెళ్ళకు కొత్త దుస్తులు పెట్టడం, తీపీవంటలతో బోజనాలు, మధుర జ్ఞాపకాలతో కటుంబాలు మొత్తం రక్షాబంధన్‌ను ఆనందంగా జరుపుకున్నారు. చిన్నారులు సైతం సాంప్రదాయ దుస్తుల్లో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ఉల్లాసంగా చేసుకున్నారు.

**రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ**
**- ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్**

**చిన్నశంకరంపేట ఆగస్టు09(జనం సాక్షి)**
రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలో ఆడబిడ్డలకు అందరికీ ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ ఇంటింటికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రాఖీ పౌర్ణమి సందర్భంగా నా అక్క చెల్లెళ్లకు చీరలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనని అందరూ తమ సోదరునిలా భావించి ప్రజాసేవలో తనతో అందరూ కలిసి రావాలని కోరారు. మునుముందు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి తన తాతగారైన మాజీ సర్పంచ్ శంకరప్ప ప్రజలకు చేసిన సేవను మర్చిపోకుండా, ప్రజల్లో ఒక్కడిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాల రాము, కుమ్మరి లింగం, నిద్రపోయిన స్వామి, తుపాకుల శ్రీనివాస్, రెడ్డి మైసయ్య, ఉడుత శ్రీమన్, తోపాటు తదితరులు ఉన్నారు

**అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు ఇందుప్రియ దొరసాని**

**మహమ్మదాబాద్/ గండీడ్,ఆగస్టు 9(జనంసాక్షి) :**
తెలుగు రాష్ట్రాలలో శనివారం జరిగే,రాఖీ పండుగ వేడుకల సందర్భంగా వివిధ గ్రామాలలో కిటకిట లాడుతున్న రాఖీ దుకాణాలు తోడబుట్టిన అన్న తమ్ముళ్ళతో అక్కాచెల్లెమ్మలు రక్షబంధన్ జరుపుకుంటారు. తోబుట్టువుళ్లకు పవిత్రమైన పండగ ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు రాఖీ పండుగ శ్రావణమాసంలో జరుపుకుంటారు.సోదర, సోదరీమణుల మధ్యఅనుబంధంని రాఖీ పండుగ గురుతు చేస్తుంది. రాఖి అంటే రక్షణ అని అర్థం సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి తన జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా రక్షణగా, ఉండాలని ఆకాంక్షిస్తారు. రాఖీ పండుగ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి జరుపుకుంటారు.నేడు శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని,కష్ట సుఖాలలో కంటికి రెప్పలా అన్నచెల్లెల బంధాన్ని కాపాడుకుంటారు.

**అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి**

**చేర్యాల మండల వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్**

**చేర్యాల (జనంసాక్షి) :** అన్న చెల్లెల ఆత్మీయ అనుబంధానికి, రక్తసంబంధాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం చేర్యాల మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ములు, అక్కా చెల్లెలు రాఖీలు కట్టి ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో రాఖీ పండుగ**

**సంగారెడ్డి, ఆగస్టు 9 ( జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలో ని సిపిఐ కార్యాలయంలో రాఖీ పండుగ జరుపుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులకు ఎం తాజుద్దీన్, షఫీ లకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు బూజమ్మ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ప్రేమ అనురాగాలకు రాఖీ పండగ నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ముస్తఫా, పూలమ్మ, బిపాషా, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



**సోదర ప్రేమకు ప్రతీకగా రక్షా బంధన్ వేడుకలు**

**నాగల్గిద్ద ఆగస్టు 09 (జనం సాక్షి)**
సోదర ప్రేమకు ప్రత్యేకంగా రక్షా బంధన్ అని రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరుడికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.నాగిల్ గిద్ద మండలంలోని వివిధ గ్రామాలలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరి తమ సోదరులకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**రాఖీ అక్షరాలతో పంచతంత్ర పాఠశాల విద్యార్థుల ప్రాముఖ్యత**

**చేర్యాల ఆగస్టు 09 (జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలో రాఖీ పండుగను పురస్కరించుకొని పంచతంత్ర పాఠశాలలో ఘనంగా సంబరాలు జరిపారు. రాఖీ అక్షరాలు రాఖీ రూపంలో విద్యార్థులు కూర్చొని పండగ ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల ఉపాధ్యాయులు చంద్రిక రమాదేవి లు విద్యార్థులకు పండగ విశిష్టతను వివరించారు. పట్టణంలోని ప్రైవేట్ వైద్యులకు, మున్సిపల్ అధికారులకు విద్యార్థులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు చిన్నారులకు అభినందనలు తెలిపారు.

**నంగునూరు మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు**





## మాజీ మంత్రి హరీష్ రావుకు రాఖీ కట్టిన మాజీ జడ్పీటిసి మీనాక్షి



**సంగారెడ్డి, ఆగస్టు 9 (జనం సాక్షి)**
రాఖీ పౌర్ణమ పురస్కరించుకొని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు కు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మాజీ జడ్పీటిసి పైతర మీనాక్షి సాయికుమార్ హైదరాబాద్ లోని అయన నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.హరీష్ రావు కు రాఖీ కట్టిన వారిలో సంగారెడ్డి మాజీ జెడ్పిటిసి సునీత మనోహర్ గౌడ్, న్యాల్కల్ జడ్పిటిసి స్వప్న భాస్కర్, కంది మాజీ ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, పీచే రాగడి పిఎసిసి చైర్మన్ శ్రావణి అరవింద్ రెడ్డి ,ఎంపీటీసీ శారద, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్ నాయకులు భాస్కర్, సాయి దత్తు తదితరులు పాల్గొన్నారు.



**- ఆనందోత్సవాలు మధ్య సోదర సోదరీమణుల ఆత్మీయ అనుబంధాల పలకరింపులు**

**నంగునూర్, ఆగస్టు 9 (జనం సాక్షి)**
నంగునూరు మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతీ ఇంట్లో సోదరి మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు,మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.అనురాగానికి, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలపరుస్తోంది. సోదరీమణులు తమ అన్నల చేతికి రాఖీ కట్టి, వారి రక్షణకు సంకల్పం కోరుతూ పరస్పర ప్రేమను పంచుకుంటున్నారు.







# నియమాలను పాటించి.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

## వనపర్తి సీఐ కృష్ణయ్య

### హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన ట్రాఫిక్ పోలీసులు



**వనపర్తి బ్యూరో ఆగస్టు9 జనంసాక్షి :**
ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాదు అని, ఆ నిబంధనలు పాటించే వారిని గౌరవిస్తామని, వనపర్తి ట్రాఫిక్ పోలీసులు నిరూపించారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వనపర్తి సీఐ కృష్ణయ్య అన్నారు. శనివారం రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు హెల్మెట్ ధరించి ,వాహనం నడుపుతున్న వాహనదారులకు మహిళా కానిస్టేబుళ్లు, ట్రాఫిక్ కానిస్టేబుళ్ళతో రాఖీలను కట్టి పువ్వులను స్వీట్లు పంచుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చన్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సీఐ గారు అన్నారు. హెల్మెట్ ఉపయోగం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామన తెలిపారు. ఈ కార్యక్రమంలో , వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ , మహిళ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన బీసీ నేత బాలలక్ష్మి



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 09 :** రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



# భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన మహారాష్ట్ర ఎమ్మెల్సీ

## - బాబు సింగ్ మహారాజ్

**మొగుడంపల్లి, ఆగస్టు 9 (జనం సాక్షి):** మండల పరిధిలోని విట్టు నాయక్ తండలో శ్రీశ్రీ భవాని మాత,సేవాలాల్ మహారాజ్ మందిర భూమి పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహారాష్ట్ర ఎమ్మెల్సీ బాబు సింగ్ మహారాజ్ పాల్గొన్నారు. మండల మాజీ జెడ్పిటిసి అరుణ విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, తన వంతు సహాయంగా మందిర నిర్మాణానికి 5 లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెరువు మరమ్మతులు చేయిస్తున్న ఇరిగేషన్ అధికారులు



**నర్వ ఆగస్టు 9 (జనంసాక్షి):**
నర్వ మండల పరిధిలో శ్రీపూరం గ్రామానికి అతి సమీపంలో ఉన్న ఊర చెరువు కురుస్తున్న వర్షాలకు,భూత్పూర్ రిజర్వాయర్ నుండి దిగువకు వస్తున్న ఎడమ కాలువ నీరు చెరువు వైపు రావటంతో వరదలుగా వచ్చి చెరువు రాత్రికి రాత్రే నిండు కుండల మారింది,ఇది చూసిన గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు,సుదర్శన్ గౌడ్ చెరువుకు అలుగులేని విషయాన్ని గమనించి ఈ వర్షం ఇలాగే కురిస్తే చెరువు తెగిపోయేలా ఉందని, సంబంధిత ఎమ్మార్వో మల్లారెడ్డికి సమాచారం ఇచ్చారు. ఎమ్మార్వో వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఈ విషయం తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నయ్య సాగర్,ఉపాధ్యక్షులు శరణప్ప చొరవతో ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి చెరువు దగ్గరకు చేరుకొని చెరువును పరిశీలించి పైనుంచి వస్తున్న నీటిని జెసిబి సహాయంతో వేరే వైపు మళ్ళించారు. ఎండాకాలం ఈ చెరువుకు శాశ్వత పరిష్కారం చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ నాయిముద్దిన్, ఎఈ సయ్యద్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు. సమాచారమిచ్చిన వెంటనే స్పందించి వచ్చిన అధికారులకు మండల కాంగ్రెస్ నాయకులకు సుదర్శన్ గౌడ్ ధన్యవాదములు తెలిపారు.

# గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి



**చేర్యాల ఆగష్టు 09 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వజ్రోజు యాదగిరి (55) ఆదివారం మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి గుండె పోటుకు గురి కావడంతో హుటాహుటిన సిద్దిపేటలోని సురభి హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన అతను కావడంతో దాహనా సంస్కారాలు చేయడానికి దాతలు ముందుకొచ్చి సహక రించాలని గ్రామస్థులు కోరుతున్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ..

## అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టిన అక్కాచెల్లెళ్ళు..
## మండల కేంద్రంలో వెల్లివిరిసిన ఆనందం..
## ప్రయాణికులతో కిక్కిరిసిన జడ్చర్ల కొత్త బస్టాండ్

**జడ్చర్ల, ఆగస్టు 9 (జనంసాక్షి):**
అన్నా చెల్లెలు.. అక్క తమ్ముళ్లు జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగను శనివారం మున్సిపాలిటీ పరిధితో పాటు, మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆడపడుచులతో ప్రతి ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన సందర్భంగా పలు స్వీటు, రాఖీ షాపులు జనంతో కిటకిటలాడాయి. రంగురంగుల రాఖీలు, అందమైన డిజైన్ గల, వెండి లాంటి రాఖీలను కొనుగోలు చేసేందుకు మహిళలు పోటీపడ్డారు. అక్క చెల్లెలు.. అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. అన్నదమ్ములు తమ అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అలాగే పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది.



**గంటల తరబడి పడిగాపులు:**
**ప్రయాణికులతో కిక్కిరిసిన జడ్చర్ల కొత్త బస్టాండ్..**
రాఖీ పండుగ రోజున ప్రయాణికులకు పడి కాపులు తప్పలేదు. బస్సుల కోసం బస్టాండ్ లో గంటల తరబడి ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూడాల్సి పరిస్థితి నెలకొంది. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రాఖీలు కట్టేందుకు సోదరుల ఇళ్లకు, తమ తల్లి గార్ల ఊర్లకు వెళ్లేందుకు



మహిళలు పోటీపడ్డారు. మహిళలకు ఉచిత బస్సులతోపాటు రాఖి పండుగ సందర్భంగా ఆర్టీసీ కేటాయించిన స్పెషల్ బస్సులలో మహిళలు స్పెషల్ చార్జీలు చెల్లించి బయలుదేరి వెళ్లారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం



**నంగునూరు,ఆగస్టు 09 (జనం సాక్షి)**
చిన్ననాటి స్నేహితులు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నంగునూరు మండలం మగ్గంపూర్ గ్రామానికి చెందిన అమ్ముల కనకయ్య ఆర్వీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 4న గుండెపోటుతో మరణించగా శుక్రవారం ఆయన అల్లుడైన ప్రవీణ్ 2011-12 పదవ తరగతి స్నేహితులు వారి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అంతేకాకుండా వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయంగా నిలుస్తామని అన్నారు.



## వివాహ వేడుకలకు హాజరు కావాలి

**ఆహ్వాన పత్రికలు అందజేసిన మంత్రి దామోదర**

**రాయికోడు లో మంత్రికి రాఖీలు కట్టిన మహిళలు**

**రాయికోడ్,ఆగసు 9, (జనం సాక్షి)**




ఈనెల 14న హైదరాబాదులో జరగనున్న తన సహోదరుని కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమానికి రావలసిం దిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం మండల కాంగ్రెస్ నాయకులకు, గ్రామాల వారిగా వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. మండల ప్రజా ప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు, వివిధ పత్రిక విలేకరులు, అభిమానులు హాజరు కావాలని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం రక్షాబంధన్ పండుగ సందర్భంగా మంత్రి కి మహిళలు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి వైస్ చైర్మన్ వినయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,మాజీ అధ్యక్షులు బస్వరాజ్ పాటిల్,మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్,యేసయ్య, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, శశికాంత్ పాటిల్, నాయకులు సతీష్ కుమార్, జ్ఞానేశ్వర్, ఏ ప్రభాకర్, మహంకాళి, గువ్వ భీమన్న, ఎం శివకుమార్, జి విటల్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ స్పిన్నర్స్ పరిశ్రమలో గోడ కూలి ఒకరు మృతి మరొకరికి గాయాలు

**తూప్రాన్ ఆగస్టు 9 (జనం సాక్షి):**



మనోహరాబాద్ మండల శ కాళ్ళకల్ యు ఆర్ లో గల శ్రీరామ స్పిన్నర్స్ పరిశ్రమలో వాటర్ ట్యాంక్ గోడ కూలీ ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలు అయిన ఘటన మనోహరబాద్ మండల పరిధిలోని శ్రీరామ స్పిన్నింగ్ మిల్ పరిశ్రమలో చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం మనోహరబాద్ గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి బాల్ రెడ్డి( 45) అనే వ్యక్తి కల్లకల్ గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ ఇద్దరు వాటర్ ట్యాంక్ దగ్గర నీరు పడుతుండగా గోడ కూలీ మీద పడడంతో గుర్తు పట్టలేని స్థితిలో బాల్ రెడ్డి చనిపోగా ఇంకో వ్యక్తి కి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలానికి మనోహరాబాద్ పోలీసులు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం చట్టం చేయాల్సిందే

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్**




**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 9(జనం సాక్షి)**

42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ల కోసం చట్టం చేసి వెంటనే అమలు చేయాలని, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మానం చేసి 42% బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రానికి ఆమోదం కోసం పంపిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని విమర్శించారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని విమర్శించారు. విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని భావిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు. చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాట పురిటిగడ్డ తెలంగాణలో బిజెపి విభజన, విద్వేష రాజకీయాల ను తెలంగాణ సమాజం అంగీకరిం చదన్నారు. రాష్ట్రంలోని బిజెపి నాయకులు సైతం బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తున్నదని అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలని సిపిఎం పోరాడుతు ంటే, సిపిఎం నాయకులను రాష్ట్రవ్యాప్తం గా అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధాలను కొనసాగి స్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్ల సాధనకై రాజీలేని పోరాటాలు చేయాలని కాంగ్రెస్ పార్టీకి సూచించారు. ఆ ఆ దిశగా అఖిల పక్ష రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రం పై పోరాడాల న్నారు. బీసీ రిజర్వేషన్ ల కోసం చేసే పోరాటం లో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.ఈ సందర్భంగా అఖిల పక్ష కమిటీ అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట రాములు, ప్రముఖ న్యాయవాది మధుసూదన్ బాబు, మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని,తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీనవర్గాలకు రిజర్వేషన్ల ద్వారా అందుతున్న కొద్దిపాటి సహాయాన్ని సైతం నిర్వీర్యం చేసేందుకు, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుటిల యత్నాలను ప్రజల ముక్తకంఠంతో వ్యతిరేకిం చాలని కోరారు. కుల గణన జరపాలని దేశ వ్యాప్తంగా డిమాండ్ వస్తుప్పటికీ, నాన్చుడు ధోరణిని ప్రదర్శిస్తున్న బిజెపికి ప్రజా పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలని ఆ దిశగా పోరాడుతున్న సిపిఎం పార్టీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తు న్నామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్, జిల్లా అధ్యక్షుడు రహమతుల్లా, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు రాజు, హాజరై మద్దతు ప్రకటిం చారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, వీవీ నరసింహ,ఉప్పేర్ నరసింహ, ఈదన్న, నర్మద,సిపిఎం నాయకులు తిమ్మప్ప, నాగార్జున, నర్సింహులు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎమ్.డి.రఫీ, ముక్తర్ కార్మికులు రంగన్న, కళ్యాణ్, నరేష్, గజేంద్ర, శివ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రమాదకర రోడ్డుకు మరమ్మతులు

**"జనం సాక్షి" కథనాలకు స్పందన**

**రూ:2 లక్షల వ్యయంతో మరమ్మతులు**

**సేవ నిరతను చాటుకున్న కాంగ్రెస్ నేత కొత్తపల్లి భాస్కర్ రెడ్డి**




ఆసియా ఖండంలోనే అరుదైన రోడ్డుకు
ఇదేమి దుస్థితి!

**న్యాల్ కల్, ఆగస్టు 09, (జనం సాక్షి) :**

అనునిత్యం రేయింబవళ్లు వేల సంఖ్యలో వివిధ రకాల వాహనాల రాకపోకలు సాగించే అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించి ంది. దశాబ్ద కాలంగా అటు ప్రభుత్వం ఇటు ప్రభుత్వ యంత్రాంగం రోడ్డుపై ఏర్పడ్డ అత్యంత ప్రమాదకర గోతులను కనీసం మరమ్మతులు చేపట్ట లేకపోవ డంతో వాహన చోదకులు, ప్రయాణికులు తరచుగా ప్రమాదాల బారిన పడి కొందరు ప్రాణాలను వదులు కోగా.. మరికొందరు క్షతగాత్రులై ఆస్పత్రులకు గురయ్యేవారు. ప్రధానంగా న్యాల్ కల్ మండల పరిధిలోని జహీరాబాద్ - బీదర్ రోడ్డు, అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు, గంగ్వార్ ప్రధాన కూడలి వద్ద పలుచోట్ల మోకాలు లోతు గోతులు ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా మారింది. మోస్తారు భారీ వర్షం కురిసిందంటే చాలు ప్రధాన కూడలి చిన్నపాటి చెరువును తలపించేలా తయారైంది. ఈ దుస్థితిపై.."జనం సాక్షి" ఈ నెల 25న.."ఆసియా ఖండంలోనే అరుదైన రోడ్డుకు" ఇదేమి దుస్థితి..! కథనం ప్రచూరించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ రోడ్డు దుస్థితి పై "జనం సాక్షి" పలుమార్లు ప్రత్యేక కథనాలను ప్రచూరించగా.. సంబంధిత రోడ్డు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ అధికారులు నేరుగా పరిశీలించారు. రోడ్డు దుస్థితిపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలను సైతం సమర్పించారు.

**ప్రమాదాల నివారణకు**

న్యాల్ కల్ మండల పరిధిలోని అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డుపై ఏర్పడ్డ అత్యంత ప్రమాదకర గోతులను మరమ్మతులు చేపట్టేందుకు మండల మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు కే.శారద రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డిల చొరవతో మరమ్మత్తులు చేపట్టారు. దాదాపు రూ:2 లక్షల మేర వ్యయాన్ని వెచ్చించి తొమ్మిది టిప్పర్ల మేర కంకర, డస్ట్ తో గోతులను పూడ్చి ప్రమాదాలు జరక్కుండా తమవంతుగా చేయూతను అందిం చారు. అత్యంత పెను ప్రమాదకంగా మారిన గంగ్వార్ ప్రధాన కూడలి వద్ద రోడ్డును శుక్రవారం రాత్రి మెరుగు పరిచారు. పెను ప్రమాదకరంగా మారిన గోతులను మరమ్మతులు చేపట్టేందుకు జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్ లు ప్రమాద స్థలి వద్దే ఉంటూ.. ప్రత్యేక దృష్టి సారించారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు బలరాం రెడ్డి, విట్టల్, రత్నం, తదితరులు ఉన్నారు.


# ఆల్బెండజోల్ మాత్రలను అందించే విధంగా చర్యలు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 9 (జనం సాక్షి):** ఈనెల 11వ తేది సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకొని 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2,11,964 పిల్లలను టార్గెట్‌గా గుర్తించామని అంగన్ వాడి పాఠశాలలు, అన్ని విద్యా సంస్థలు, కళాశాలలు, పాఠశాలల్లో నులిపురుగుల 400 మాత్రాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌డిడి కార్యక్రమము లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యుల పాత్ర చాలా కీలకమైనదని..ప్రైవేటు యజమానులు తమకు సంబంధించిన పాఠశాలలోని పిల్లలకు ఎన్ డి డి కార్యక్రమము రోజున తప్పకుండా మాత్రలు మింగించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం



అందరూ పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు అందిస్తారని ఒకవేళ స్కూలుకు రాని పిల్లలను డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి ఈనెల 18వ తేదీన వారికోసం ప్రత్యేకంగా తొలి పురుగుల నివారణ మాత్రలు ఇస్తారని చెప్పారు. ఎన్‌డిడి రోజు పిల్లలు అందరూ హాజరు అయ్యేటట్లు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, మిషనరీ పాఠశాలల పిల్లలందరిని ఎన్‌డిడి కార్యక్రమములో పాల్గొనేటట్లు మానటరింగ్ చేశామన్నారు.ప్రతి పాఠశాల, కళాశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని లేక లెక్చరర్ ని నోడల్ ఆఫీసర్ గా ఎన్నుకోని.. సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలలు ఎన్ డి డి కార్యక్రమములో పాల్గొనాలాన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సిలలో మాత్రలు అందుబాటులో ఉన్నాయని విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఎ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను




వేయాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కవిస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో మాత్రలు ఇంటికి ఇవ్వరాదని స్కూల్ గ్రూప్ నుండి తల్లి దండ్రులకు ఎస్ఎంఎస్ పంపించాలన్నారు. ఎన్‌డిడి కార్యక్రమము తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య శాఖకు పంపించాలాన్నారు. అంగన్ వాడి సెంటర్ లో చిన్న పిల్లలు ఉంటారు కనుక మాత్రలను (1/2 మాత్ర) నీటిలో గాని, పాలలో గాని కరిగించి మింగించాలని కార్యక్రమము తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య సిబ్బందికి అందించాలన్నారు.

# బీహార్‌లో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

## బిజెపి సంఘంగా మారిపోయిన కేంద్ర ఎలక్షన్ కమిషన్- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 09 (జనం సాక్షి)** మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని,బీప్రజా హక్కులను కూని చేస్తుందని, త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని తెలిసినా బిజెపి మోడీకి అక్కడ అధికారాన్ని నిలుపుకోవడం కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి తెచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగ ఉన్న ప్రజల ఓట్లను సుమారు 60 లక్షలు తొలగించడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీహార్ లో మత ప్రాతిపాదకన ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ సుందరయ్య భవన్ నుండి న్యూ బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ అధికారం తప్ప ప్రజాస్వామ్యం అంటే బిజెపికి నచ్చడం లేదన్నారు. ఎన్ని అడ్డదారులైన తొక్కి అధికారం లోకి రావాలనే ప్రయత్నాలు తప్ప ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలనే చిత్తశుద్ధి బీజేపీ కి లేదని విమర్శించారు. ఇప్పటికే మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. స్వతంత్రంగా పని చేయాల్సి కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి అనుబంధ సంఘంగా మారిపోయిందని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తే మను స్మృతిని రాజ్యాంగంగా భావి స్తున్న బిజెపి ఓటు హక్కును రద్దు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, కృష్ణ, నాయకులు అశోక్, శివ కుమార్, మల్లేష్, శ్రీనివాస్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కి రాఖీలు కట్టిన మహిళలు

**రేవల్లి, ఆగస్టు 09 (జనంసాక్షి)** గోపాల్ పేట మండల కేంద్రాలో గత సంవత్సరం ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కు రాఖీ పండుగ సందర్భంగా మహిళలు అందరూ కలిసి ఘనంగా రాఖీలు కట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తసంబంధం లేకున్నా, రాఖీ కట్టకున్న ఈ దేశంలో సమస్త మహిళా లోకానికి సమస్త హక్కులను ఇచ్చి, రక్షణ కల్పించి ఈ లోకానికి అసలైన "అన్న తనాన్ని, అన్న ప్రేమని" ప్రపంచానికి చాటి చెప్పిన అంబేద్కర్ మన అన్న తమ్ముళ్ళందరికీ నిజమైన ఆదర్శమని అన్నారు. బాను చెందర్, కొంకి రమేష్, గంధం నాగరాజు, చెన్నగళ్ళ లక్ష్మణ్, వెంకటేష్, ఎంగరిగల్ల



కుర్మయ్య, బురాన్ శ్రీను, కొమ్ము రామకృష్ణ, కర్రోళ్ల కుర్మయ్య, ఎంగరిగల్ల అనిల్, కె.బాబు, ఎర్రనాగుల వెంకటయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్‌లో ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్రంలోని డాక్టర్లు అంతా హర్షం వ్యక్తం చేశారని మంత్రికి అసోసిషన్ ప్రతినిధులు వెల్లడిం చారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సంఘం ప్రతినిదులు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ (టీజీజిడిఏ) అధ్యక్షులు డా. నరహరి, సెక్రెటరి జనరల్ డా. లాలు ప్రసాద్, డా. రాహుఫ్, డా. వినయ్ కుమార్, డా. గోపాల్, డా. క్రాంతి, డా. అశోక్, డా. రామ్ సింగ్‌లు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవీత ధారణ



**అమీన్పూర్, ఆగస్టు 09(జనం సాక్షి)** రామచంద్రాపురం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం యజ్ఞోపవీత దారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు తడుక నాగభూషణం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సాయి నగర్ కాలనీలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్యుడు శ్రీ మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజు సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు యజ్ఞోపవీతం, పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నర్సింహులు, గోవర్ధన్, విజయ్, వీరేశం, వెంకటేష్, లక్ష్మణ్ గోవర్ధన్, విట్టల్, హరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలతో నీట మునిగిన సంగారెడ్డి వ్యవసాయ మార్కెట్

- రైతులు విక్రయదరులు తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 9 (జనం సాక్షి)** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి సంగారెడ్డి రైతు బజార్ వ్యవసాయ మార్కెట్ యాడ్‌లో తీవ్రంగా నీరు చేరి చెరువుల తలపించింది కూరగాయలు కొట్టుకుపోయాయి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రైతులు కూరగాయల కూరగాయల దుకాణ విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ సందర్భంగా ఎప్పుడు లేనంత గా వర్షం పడడంతో భారీగా రైతు బజార్లు వరద చేరి రైతులకు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొన్నారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకో వడంలేదని విక్రయదారులు వేదన వ్యక్తం చేశారు.






## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**- బిఆర్ఎస్ మండల పార్టీ యువ నాయకుడు - తగుళ్ల కొండల్ యాదవ్**

**వెల్దండ ఆగస్టు 09 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని పోతేపల్లి గ్రామానికి చెందిన గన్నోజు బాలస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన బిఆర్ఎస్ మండల యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాలస్వామి మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సాయి యాదవ్, లట్టు యాదవ్, అంజి యాదవ్, మహేష్ యాదవ్, శేఖర్ చారి,అర్జున్,శివ తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**భూత్పూర్ ఆగస్టు 09 (జనంసాక్షి):** పోలీస్ స్టేషన్ ఎదురుగా భారత్ పెట్రోల్ బంకు సమీపంలో హైవే రోడ్డుపై శనివారం తెల్లవారు జామున గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. 40 నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి రోడ్డు మీద భూత్పూర్ నుంచి మూసాపేట వైపు వెళ్లే తెలియని వాహనం ఢీకొందన్నారు. మృతుడి శరీరంపై నలుపు గీతల చొక్కా ఉందన్నారు. మృతదేహాన్ని మహబూబ్ నగర్ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు చెప్పారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు భూత్పూర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్రతి రైతు బీమా చేయించుకోవాలి

**- ఈనెల11నుంచి రైతు బీమా ప్రారంభం**

**మహమ్మదబాద్ ఆగస్టు 9 (జనంసాక్షి) :** బీమా లేని రైతులు బీమా చేయించుకునేందుకు ఆసన్నమైంయిదని వ్యవసాయ అధికారి నరేందర్ తెలిపారు. 20025-2026 సంవత్సరానికి గాను ఈనెల ఆగస్టు 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు చివరి గడువు విధించినట్లు ఆయన తెలిపారు. 14వ తేదీ నుండి రైతు బీమా మొదలవుతుందని సూచించారు. ఈ సంవత్సరం కొత్త పట్టదారులకు పట్టా బుక్కు వచ్చినవాళ్లు ఇంతకుముందు దరఖాస్తు పెట్టుకొని వారు ఆయా గ్రామాల వారిగా వ్యవసాయ అధికారికి దరఖాస్తు పత్రాలు అందించాలని సూచించారు. ఒక్కసారి దరఖాస్తు చేసినవాళ్లు పాత బీమా ఉన్నవాళ్లు మళ్లీ దరఖాస్తు పెట్టుకోవలసిన అవసరం లేదన్నారు. బీమాకు దరఖాస్తు చేసుకోవాల్సిన పత్రాలు పట్టదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, ఈపత్రాలను వ్యవసాయ అధికారికి అందించాలన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



### సోదర భావానికి ప్రతీక రక్షబంధన్

**- పద్మశాలి సంఘం అధ్యక్షులు కాశీ విశ్వనాథ్**

**జడ్చర్ల, ఆగస్టు 9 (జనంసాక్షి):** సోదర భావానికి ప్రతీకగా ప్రతి ఏటా జరుపుకునే రక్షాబంధన్, నూలు రాఖీ పౌర్ణమి వేడుకలు హిందూ సాంప్రదాయ ప్రతీకలని జడ్చర్ల, కావేరమ్మపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట శ్రీ అంబ భవాని దేవాలయంలో జడ్చర్ల, కావేరమ్మపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం నూలు రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. నూలు రాఖీ పౌర్ణమి విశిష్టతను, శ్రీ మార్కండేయ స్వామి చరిత్రను పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న కాశీ విశ్వనాథ్, ఉపాధ్యక్షులు మారేపల్లి శ్రీనివాసులు వివరించారు. దేవాలయ ప్రాంగణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పద్మశాలి కుల బంధువులు నూలు దారంతో జంధ్యాలను తయారుచేసి స్వామివారికి జంధోత్సవాన్ని నిర్వహించి, భక్త మార్కండేయ పల్లకి సేవ కార్యక్రమాన్ని శ్రీ అంబ భవాని దేవాలయం నుండి హనుమాన్ ఆలయం వరకు పురవీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పర్వతాలు, ప్రధాన కార్యదర్శి ఒగ్గు శ్రీధర్, సభ్యులు చంద్రశేఖర్, ఆంజనేయులు, వెంకటయ్య, రంగనాయకులు, ఆంజనేయులు, రమేష్, అనంతయ్య, శ్రీనివాసులు, నరహరి, వెంకటేష్, అనిల్ కుమార్, జంగయ్య, చంద్రశేఖర్, నాగేష్, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



**జిల్లా వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్**

**సంగారెడ్డి, ఆగస్టు 9 (జనంసాక్షీ)**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి, సదాశివ పేట, పటాన్చెరు, హైదరా బాద్, జోగిపేట్, న్యాల్కల్, రాయికోడ్, నారాయణ ఖేడ్ పట్టణాలలో సోదరులకు రాఖీ కట్టేందుకు ప్రేమానురాగాలతో తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్లు రద్దీగా కనిపిం చాయి. వివిధ పార్టీల రాజకీయ నాయకులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మహిళా నాయకురాలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

**మల్దకల్ ఆగస్టు 9 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామ గ్రామాన వాడవాడలో రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలు,అక్క తమ్ముళ్లు ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్ జరుపుకుంటారు. సోదరి సోదరుని క్షేమం కోరుతూ సోదరుడు సోదరికి ఎల్లవేళలా రక్షణగా నిలుస్తాడు. ఈ ప్రేమను బంధానికి చిహ్నామేరాఖీ పండుగ జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకునే ఈ పండుగ ఆడపడుచులు పుట్టింటికి వెళ్లి అన్న, తమ్ముడు రాఖీ కట్టి వెళుతుంటారు. వీరందరూ క్షేమంగా సంతోషంగా ఉండాలని ఆకాం క్షిస్తూ అక్కా చెల్లెళ్లకు, ఆడపడు చులకు, మహిళలు రాఖీ పౌర్ణమి జరుపుకుం టారు. ఎల్కూరు, పాల్వాయి, బిజ్వారం,ఎల్కూరు, విఠలాపురం, తాటికుంట,కుర్తి రావులచెరువు, నాగర్ దొడ్డి, సద్దలోనిపల్లి, ఉలిగేపల్లి, మద్దెలబండ, పెద్ద పల్లి, అమరవాయి,పెద్దొడ్డి చర్ల గార్లపాడు తదితర గ్రామాలలో రక్షాబంధన్ జరుపుకున్నారు.



## మంత్రి వాకిటి శ్రీహరికి సోదరీమణుల రాఖీ

మక్తల్, ఆగస్టు 09 (జనంసాక్షి)
రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర-సోదరీ మణుల అనురాగ బంధాన్ని ప్రతిబింబించే విధంగా, మహిళలు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోదరీమణులు చిన్ననాటి నుంచీ చూపిన ప్రేమ, ఆప్యాయత, ప్రోత్సాహం తన వ్యక్తిగత ఎదుగు దలకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సోదర-సోదరీమణుల బంధం సమాజంలో స్నేహం, అనురాగం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే అమూల్యమైన సంప్రదాయమని ఆయన అన్నారు. మంత్రి సోదరీమణులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ బంధం ఎల్లప్పుడూ అటుటి నిలిచి మరింత బలపడాలని ఆకాంక్షించారు.



### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి రాఖీ కట్టిన తన సోదరీ

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 9 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే స్వగృహం నందు శనివారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి తన సోదరీ రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతల పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతిరూపం రక్షాబంధన్ పండుగను తెలిపారు.





# ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామి గంప జాతర

**మల్దకల్ ఆగస్టు 9(జనంసాక్షి)**
మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శనివారం పౌర్ణమి సందర్భంగా గంప జాతర నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో సమీపంలోని దేవర గట్టుపై వెలిసిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి ఊరేగిం పుగా వెళ్లి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని దశమి కట్ట వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా స్వామి వారిని తీసుకువచ్చి పూజలు నిర్వహించారు. పట్వారి అరవిందరావు,రవి,వాల్మీకి పూజారులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

**శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శనివారం పౌర్ణమి సంద ర్భంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం అంగరంగ వైభవం గా జరిగింది. ఈ సందర్భంగా పత్తికొండ వాస్తవ్యులు సందీప్ దంపతులు, దామ శంకరయ్య దంపతులు, తాటికుంట గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి కుమారుడుగజేందర్ రెడ్డి దంపతులు, చెన్నిపాడు జనార్దన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యం లో కల్యాణాన్ని అర్చకులు మధుసూదనాచారి తదితరులు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని దాత దామ శంకరయ్య దంపతులు నిర్వహించారు.అలాగే అన్నదాన కార్యక్రమాన్ని దామ శంకరయ్య దంపతుల ఆధ్వర్యంలో దామ మురళి పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పట్వారి అరవిందరావు,దామ శంకరయ్య కుటుంబాన్ని శేష వస్త్రంతో సన్మానించారు.

